భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణం

- దేశంలోని ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగ వృత్తుల్లో ఆర్థిక వ్యవస్థలోని వృత్తి వ్యవస్థ నిర్మాణం జరుగుతుంది. స్వాతంత్ర్యానంతరం భారత ఆర్థిక వ్యవస్థ అనేక నిర్మాణ పరమైన మార్పులకు గురైంది.
- వ్యవసాయోత్పత్తి, ఉత్పాదకతలు భూయజమాన్య నిర్మాణం, ఋతుపవనాలు, సాంకేతిక విజ్ఞాన స్థాయిలపై ఆధారపడి ఉంటాయి. భారత వ్యవసాయం ఓ సాంకేతిక మార్పుకు లోనైంది. అదే 'హరిత విప్లవం'
- పరిశ్రమల నిర్మాణాన్ని యాజమాన్య విధానం,పెట్టుబడి పరిమాణం, ఉత్పాదకత విభాగం అనేక విధాలుగా వర్గీకరించారు. ప్రభుత్వ రంగం, ప్రైవేటు రంగం, విదేశీ రంగం అనే మూడు విభాగాలు భారత దేశ పరిశ్రమలో ఉన్నాయి. భారీతరహా, చిన్నతరహా, అల్పతరహా పరిశ్రమలను వర్గీకరించవచ్చు.
- ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం, పరిశ్రమలు సృష్టి చేకూరిస్తే, సేవారంగం నవీకరణను చేకూర్చింది.
- మన దేశంలో 'రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా' ద్రవ్యాధికారం ఉన్న కేంద్ర బ్యాంకు.
- జనాభా పెరుగుదల, నిరక్షరాస్యత, పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం మన దేశం ముందున్న ప్రధాన సవాళ్ళు.
- ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంస్థలు ''ప్రభుత్వ రంగ సంస్థలు''. దేశ పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వరంగం కీలక పాత్ర వహిస్తుంది.
- వ్యవసాయానికి, పరిశ్రమలకు అనువైన ఉత్పాదకాలను మౌళిక పరిశ్రమలు అంటారు.
- సేవారంగంలో ద్రవ్య, బ్యాంకింగ్ సంస్థలు ముఖ్యపాత్రను వహిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దోహదపడుతుంది. ప్రసార సాధనాలు, ద్రవ్య, బ్యాంకింగ్ సంస్థలు పెరుగుదల ఎంతో జరిగింది.

1. భారత ఆర్థిక వ్యవస్థలో వృత్తి వ్యవస్థ నిర్మాణాన్ని వివరించండి? (4 మార్కులు)

మనదేశ ఆర్థిక వ్యవస్థలో మూడు రకాల వృత్తి రంగాలున్నాయి.

a) **ప్రాథమిక రంగం:** వ్యవసాయం, చేపలపెంపకం, తోటల పెంపకం, గనుల త్రవ్వకం మొ॥నవి

b) **ద్వితీయ రంగం:** పెద్ద, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తి కార్యక్రమాలు

c) **తృతీయ రంగం :** బ్యాంకింగ్, వాణిజ్య, ప్రసార సాధనాలు, కంప్యూటర్లు మొదలైనవి.

2. భారత ఆర్థిక వ్యవస్థలో సేవారంగం పాత్ర ఏమిటి?

a) రవాణా, సమాచార ప్రసారం, ఆర్థిక సంస్థలు, బ్యాంకింగ్, భీమా ఇవన్నీ సేవారంగం లోనివే.

b) సేవారంగం నవీకరణని సూచిస్తుంది.

c) రవాణా – ఉత్పత్తి, సరఫరా, మార్కెట్‌కు ఎంతగానో అవసరం

d) సమాచార ప్రసార వ్యవస్థలు కొనుగోలుదార్లకు, అమ్మకం దార్లకు అనుసంధానం కలుగజేస్తున్నాయి.

e) భీమా పథకాల ద్వారా వ్యక్తులకు సంరక్షణ లభిస్తుంది.

f) బ్యాంకింగ్ ప్రజల నుంచి పొదుపు మొత్తాలను సేకరించి ఉత్పత్తిదారులకు అవసరమైన వనరులను సమకూర్చును.

g) పౌరపాలన ద్వారా ప్రజలకు సేవలు అందుతున్నాయి.

3. భారత పారిశ్రామికీ కరణలో ప్రభుత్వరంగ పాత్ర తెల్పండి. (4 మార్కులు)

a) ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలను 'ప్రభుత్వరంగ సంస్థలు' అంటారు.

b) పారిశ్రామికీకరణలో భారత ప్రభుత్వరంగం ప్రధాన పాత్ర పోషిస్తుంది.

c) మౌళిక పరిశ్రమలు ఎక్కువగా ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయి.

d) ప్రభుత్వ రంగం ఉపాధి కల్పనకు, సాంకేతిక అభివృద్ధికి, పారిశ్రామిక వికేంద్రీకరణకు, ప్రాంతాల మధ్య అసమానతలను తొలగించడానికి దోహదపడుతుంది.

e) పారిశ్రామికీ కరణతోపాటు ప్రభుత్వరంగం సమాజాభివృద్ధికి తగిన కృషిచేస్తుంది.

f) ప్రభుత్వ నియంత్రణలో ప్రైవేటు రంగం పనిచేయడానికి వీలుగా 'లైసెన్సింగ్ విధానాన్ని' ప్రభుత్వ అమలు పరుస్తుంది.

4. భారత వ్యవసాయ రంగంలో కమత పరిమాణం, ఉత్పాదకతల మధ్య ఉన్న సంబంధాన్ని వివరించండి. (2 మార్కులు)

భారత వ్యవసాయ ఉత్పాదకత వివిధ అంశాలతో పాటు కమత పరిమాణంపైనా ఆధారపడి ఉంటుంది. చిన్న కమతాల్లో సాంద్ర వ్యవసాయం సాధ్యం అవుతుంది కాబట్టి వాటిల్లో దిగుబడి పెద్ద కమతాల్లో కన్నా ఎక్కువగా ఉంటుంది. కమత పరిమాణానికి, ఉత్పాదకతలకు మధ్య విలోమ సంబంధం ఉంది.

5. మౌళిక పరిశ్రమలు ఏవి? (1 మార్కు)

ఇనుము, ఉక్కు, రసాయనాలు, సిమెంట్, విద్యుచ్ఛక్తి మొదలైన పరిశ్రమలు మౌలిక పరిశ్రమలు

6. హరిత విప్లవం అంటే ఏమిటి? (1 మార్కు)

కొత్త సాంకేతిక పద్ధతులు, మెరుగైన జలనిర్వహణ పద్ధతులు అమలు పరచి వ్యవసాయ రంగ ఉత్పాదకత, ఉత్పత్తులను పెంపొందించడమే 'హరిత విప్లవం'

7. FERA విస్తరించండి? (1 మార్కు)

Foreign Exchange Regulating Act.

ఖాళీలను పూరించండి

1. సక్రమ నీటి నిర్వహణ పద్ధతులు .....తో ముడిపడి ఉన్నాయి.
2. పరిశ్రమలు యంత్రాలు, సామాగ్రిని సప్లయి చేసే పరిశ్రమలు.....
3. భారతదేశంలో ..... కేంద్ర బ్యాంకుగా ద్రవ్యాధిపత్యం కలిగి ఉంది.
4. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు..... నిబంధనలకు లోబడి ఉన్నాయి.
5. ప్రభుత్వ యజమాన్యంలో నడిచే సంస్థలు.....
6. వ్యవసాయం, చేపలు పట్టడం, తోటల పెంపకం ..... రంగంలో ఉన్నాయి.
7. నిర్మాణం, తయారీ పరిశ్రమలు ..... రంగంలో ఉంటాయి.
8. బ్యాంకింగ్, వాణిజ్యం, ప్రసార సాధనాలు ..... రంగంలో ఉపాధి కల్పిస్తాయి.
9. FEMA విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం (Foreign Exchange Money Management Act.)
10. భూకమత పరిమాణానికి, ఉత్పాదకతకు మధ్య సంబంధం .....

జవాబులు

1. హరిత విప్లవం 2. ఉత్పాదక పరిశ్రమలు 3. రిజ్వర్ బ్యాంకు 4. RBI
5. ప్రభుత్వ రంగ సంస్థలు 6. ప్రాథమిక 7. ద్వితీయ 8.సేవా
9. విదేశీమారక ద్రవ్య నిర్వహణ చట్టం 10. విలోమ

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. **రవాణా, సమాచార ప్రసారం, ఆర్థిక సంస్థలు, బ్యాంకింగ్, భీమా, పౌరపాలన ఏ రంగానికి చెందుతాయి.**

   ఎ) ప్రభుత్వ రంగం బి) ప్రాథమిక రంగం సి) సేవారంగం డి) ద్వితీయ రంగం

2. **సాంకేతిక పద్ధతులు, మెరుగైన జల నిర్వహణ పద్ధతులు, అధిక దిగుబడి విత్తనాల వాడకం, సస్యరక్షణ కై మందులవాడకం ఏ విప్లవంలో ముడిపడి ఉన్నాయి.**

   ఎ) రక్త రహిత విప్లవం బి) శ్వేత విప్లవం సి) నీలి విప్లవం డి) హరిత విప్లవం

3. **ఇనుము, ఉక్కు , బొగ్గు, రసాయనాలు, విద్యుచ్ఛక్తి మొదలైనవి ఏ రకం పరిశ్రమలు**

   ఎ) మౌలిక బి) ఉత్పాదక సి) మధ్యతరహా డి) వినయోగ వస్తు

4. **1994 టెలికమ్యూనికేషన్ విధానం ఏ ప్రతిపాదన చేసింది.**

   ఎ) ఉపాధి పెంపు బి) కేబుల్ లైన్స్ పెంచుట
   సి) ప్రైవేటు పెట్టుబడుల పెంపు డి) విదేశీ పెట్టుబడుల తగ్గింపు

5. **కింది వాటిలో హరిత విప్లవంతో సంబంధం ఉన్నది.**

   ఎ) కొత్త రకం రసాయన ఎరువులు బి) కొత్త క్రిమి సంహారకాలు

సి) అధిక దిగుబడి విత్తనాలు, సక్రమ నీటి పారుదల డి) పైవన్నీ

జవాబులు

1) సి 2) డి 3) ఎ 4) సి 5) డి

జతపరచండి:

1. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా	( ) A) ఉత్పాదక పరిశ్రమలు
2. వ్యవసాయ రంగ నిధులు	( ) B) మౌలిక పరిశ్రమలు
3. టెలికాం ప్రైవేటీకరణ	( ) C) మధ్యతరహా పరిశ్రమలు
4. విద్యుత్ ఉపకరణాలు, ఆటోమోబైల్స్	( ) D) భూ సంస్కరణలు
5. అల్యూమినియం, ఎరువులు	( ) E) విదేశీ ఋణం
6. తోటల పెంపకం, గనుల తవ్వకం	( ) F) విదేశీ వ్యాపారం
7. పారిశ్రామిక రంగం	( ) G) విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం
8. భూ పరిమితి చట్టం	( ) H) సేవారంగం
9. FEMA	( ) I) ద్వితీయ రంగం
10. బ్యాంకింగ్, వాణిజ్యం	( ) J) ప్రాథమిక రంగం
	( ) K) వ్యవసాయ ద్రవ్యం
	( ) L) 1934 చట్టం
	( ) M) 1994 ప్రభుత్వ ప్రకటన

జవాబులు

1 – L 2 – K 3 – M 4 – A 5 – B 6 - J 7 - I 8 - D
9 - G 10 - H